


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 08




ప్రజా సంక్షేమ పథకాలకు,రాష్ట్ర అభివృద్ధికి

# అధిక ప్రాధాన్యత



**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

సంక్షేమ పథకాల అమలుకు, రాష్ట్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్.పి. నితికా పంత్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య లతో కలిసి హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ



సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేపడుతుందని, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి, 500 రూపాయలకే రాయితీ సిలిండర్, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లాలో విద్య, వైద్య అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేసిన జిల్లా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి





పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి 18 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 35 కోట్ల రూపాయలతో పట్టణానికి త్రాగునీరు కొరకు నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కాగజ్ నగర్ లో, కౌటాల మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.అంతకు ముందు కాగజ్ నగర్‌కు విచ్చేసిన మంత్రికి ఎస్ పి ఎం అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి గౌరవ వందనం అందించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



ప్రజలతో మమేకమై

# ప్రజాసేవ చేస్తాం

**- అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉపాధి శిక్షణ శాఖ సంచాలకులు నిర్మల కాంతి వెస్లీ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేస్తున్నామని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 47 కోట్ల 11 లక్షల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్య శిక్షణను అందించి యువతకు ఉపాధి కల్పించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అందని రేషన్ కార్డులను అర్హులకు అందించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

( మిగితా...2లో )

# ఆదివాసీల ఆరాధ్యదైవం

**- నాగోబా జాతర ప్రారంభం - శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించిన మెస్త్రం వంశీయులు**



**ఆదిలాబాద్, జనవరి 19సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ (ఇంద్రవెల్లి) మండలం కేస్లాపూర్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన నాగోబాజాతర,పుష్యమాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది.

( మిగితా...2లో )

---

# జిల్లాలో మహిళా సంఘాలకు

## రూ. 4.25 కోట్ల వడ్డీ లేని రుణాలు - జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 1049 సంఘాలకు గాను రూ. 4,25,70,880/- విలువైన వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులు డీబీటీ పద్దతి ద్వారా నేరుగా సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. మహిళలు కట్టిన వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ తిరిగి చెల్లిస్తోందని తెలిపారు. ఈ డబ్బును కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్యం లేదా వ్యాపార విస్తరణకు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పట్టణంలో సుమారు 11,000 మంది మహిళలకు (దాదాపు 30% కుటుంబాలకు) దీని ద్వారా లబ్ధి చేకూరుతోందని అన్నారు. మహిళలు ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, విజయ డెయిరీ పార్లర్లు, స్కూల్ యూనిఫామ్ కుట్టు పని, పెట్రోల్ బంకుల నిర్వహణలో రాణిస్తున్నారని, అలాగే ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ఉత్పత్తులను విక్రయించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 1049 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 4 కోట్ల 25 లక్షల 70 వేల 880 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును కలెక్టర్, అదనపు కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్ అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.ఎం.సి మెప్మా శ్రీనివాస్, టి.ఎం.సి మెప్మా భాగ్యలక్ష్మి, సిబ్బంది, ఆర్.పి.లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 20 జనవరి 2026

# ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం

**- అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

మొదటి పేజీ తరువాయి....

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సోమనపల్లి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టి కొనసాగుతున్నాయని తెలిపారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ద్వారా 20 లక్షల రూపాయలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచడంతో పాటు అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం జరుగుతుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరిస్తూ మరొక ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, క్యాంటీన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాములు తయారు చేయడం, ఇతర వ్యాపారాలను నిర్వహించే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీ కి 30 కోట్ల రూపాయలు మంజూరు చేసి నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని నిరంతరం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ ప్రజల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా, రైతు భీమా పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సమీప ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయం చేకూరేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పరిధిలోని 214 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 76 లక్షల 65 వేల 430 రూపాయల చెక్కును అందజేశారు. చెన్నూర్ పట్టణంలోని 16వ వార్డు కొత్తగూడెం కాలనీలో 50 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. 8వ వార్డులో 1 కోటి 40 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో బైపాస్ సి సి రోడ్డు నిర్మాణం, 9వ వార్డులో 18 లక్షల 50 వేల రూపాయలతో సి సి రోడ్డు పనులు, 15వ వార్డులో 20 లక్షల రూపాయల ఎస్ బి ఎం నిధులతో నూతన ఆస్పిరేషన్ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల ఆరాధ్యదైవం

**- నాగోబా జాతర ప్రారంభం - శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించిన మెస్త్రం వంశీయులు**

మొదటి పేజీ తరువాయి...

మెస్త్రం వంశీయులు పవిత్ర గంగాజలంతో నాగోబా దేవతకు అభిషేకం చేసి, కొత్త కుండల్లో వండిన నైవేద్యాలను సమర్పించి శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్,రాజర్షిగా, ఎస్పీ అఖిల్ మహజన్ ,ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, నాగోబా దేవతకు హారతి ఇచ్చి జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కేస్లాపూర్ నాగోబా జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. మెస్త్రం వంశీయులు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించడం వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జాతరను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన గూడాల్లోని ప్రతి కుటుంబంపై నాగోబా దేవత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నాగోబా జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నెల 22న జరగనున్న 'దర్బార్' కార్యక్రమంలో గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన నాగోబా జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ, గిరిజనుల ఆచార వ్యవహారాలకు నాగోబా జాతర ఒక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా, పారిశుధ్యం, వైద్య శిబిరాల ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం దర్బార్?లో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, ఈ నెల 22న నిర్వహించనున్న



దర్బార్ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ, జాతర సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. అంతకుముందు మెస్త్రం వంశీయులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి నాగోబా దేవత చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ నరేష్ జాదవ్ ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్ ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, వివిధ శాఖల అధికారులు, మెస్త్రం వంశీయుల పీఠాధిపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వంటశాల షెడ్‌ను ప్రారంభించిన**

# చింతపల్లి సర్పంచ్ కృష్ణారావు

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి, మండలంలోని చింతపల్లి గ్రామపంచాయతీ చెలిమేల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో సోమవారం రోజున చింతపల్లి సర్పంచ్ చిక్రం



కృష్ణారావు పాఠశాల వంటశాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాందేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిబ్బంది సర్పంచ్ ను సాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు సర్పంచ్ ను కోరారు.



# ఇచ్చోడ మండలంలో

## ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు

**అధిక మొత్తంలో ప్రయాణికులను ఎక్కించుకున్న 2 ఆటోలు.సీజ్.- సిఐ బండరి రాజు**



**ఇచ్చోడ,సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండలం పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తూ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ, నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకొని వెళ్తున్న ఇద్దరు ఆటో డ్రైవర్లపై 281 బి ఎన్ ఎస్ సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. ఇచ్చోడ మండలంలోని అందరూ ఆటో మరియు ఇతర వాహన డ్రైవర్లు, ఇకపై ఎవరు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపినా, లేదా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణించినా, వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయి. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే సంబంధిత వాహనాలను సీజ్ చేసి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రథమ లక్ష్యం. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు. అని అన్నారు.

# వివేకానంద పాఠశాలలో ఉచిత ప్రవేశాలు

**పెంబి,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్:**

వసంత పంచమిని పురస్కరించుకొని పెంబి మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో నూతన విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లను కల్పిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ పుప్పాల మల్లేష్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లి తండ్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పరిపాలన సాగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లాలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తూ పంచాయత వ్యవస్థను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు -- అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు -- వినతులు, ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం, స్థలంలో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి. పి. ఎం. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి .. ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు అంబాజీ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు అంబాజీ అన్నారు. సోమవారం ఐ టి డి ఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పలువురు ఆదివాసీలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బీంపూర్ మండలానికి చెందిన శ్రీకాంత్ తనకు డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలానికి చెందిన జంగు భాయ్ తాను బి . ఎస్ సి. నర్సింగ్ కోర్సు చేస్తున్నానని, స్టడీ మెటీరియల్ కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొందరు గిరిజన రైతులు అటవీ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



## వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ

# త్వరితగతిన పూర్తి చేయాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల బ్యూరో,జనవరి 19, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్,





గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చేపడతామని, అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 98 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ



చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లు, సిబ్బంది కేటాయింపు, లాజిస్టిక్స్ అంశాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధులకు గర్భిణీలు, బాలింతలు, దివ్యాంగులు, అలాగే వచ్చే మార్చి నెలాఖరు నాటికి పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తెరవాల్సిందిగా, అందుకు బ్యాంకు అధికారులు సహకారం అందించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద లాజిస్టిక్స్, మౌలిక వసతుల పర్యవేక్షణకు ఒక్కో లొకేషన్‌కు ఒక "ఇంచార్జ ఆఫీసర్"ను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సంబంధిత నోడల్ అధికారులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లు సిద్ధంగా ఉండాలని, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ విద్యాలయాల్లో అడ్మిషన్లు, ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,జడ్పీ సీఈఓ,డీఆర్డీఓ రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీం,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత,ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డైరెక్టర్ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లాఅధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్‌పీఎస్ఎస్ పాఠశాలలో ఆధార్ సెంటర్ ప్రారంభం

## - గ్రామస్తులకు అందుబాటులో ఆధార్ సేవలు

**సిరికొండ, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:** గ్రామ ప్రజలకు ఆధార్ సేవలను సమీపంలోనే అందించేందుకు ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని జడ్‌పీఎస్ఎస్ పాఠశాలలో సర్పంచ్ బోడ్డు దత్తు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆధార్ సంబంధిత సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇకలేదన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా పిల్లలు, వృద్ధులు, కొత్తగా జనించిన శిశువులకు ఆధార్ నమోదు, సవరణలు, బయోమెట్రిక్ అప్‌డేట్లు వంటి సేవలు వేగంగా లభిస్తాయని చెప్పారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ ఆధార్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి ఆధార్ నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోకల రాజు,ఎంఈవో సునీల్, రెవెన్యూ సిబ్బంది గణేష్,పాఠశాల సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# రైతు భీమా నామినీ పత్రాల పరిశీలన

**పెంబి,సూర్య మేజర్ న్యూస్ :** అనారోగ్య కారణాలతో ఈ నెల 13వ తారీఖున కర్ణంలోద్ది గ్రామానికి చెందిన రైతు రాథోడ్ గంగారం మరణించగా మృతుని కుటుంబాన్ని ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్, స్థానిక సర్పంచ్ చిన్ను పటేల్‌తో కలిసి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ మరణించిన రైతు రూ. 5 లక్షల రైతు భీమాకు అర్హుడిగా ఉన్నట్టు తెలిపారు. మృతుడి మరణానికి సంబంధించిన విషయాలతో పాటు నామిని నుండి అవసరమైన వివరాలు,ధృవపత్రాలను సేకరించారు. వీలైనంత త్వరగా రిపోర్టును ఉన్నత అధికారులకు పంపించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహకారం వెంటనే అందేలా చర్య తీసుకుంటామని ఏఈఓ రాజ్ కుమార్ తెలిపారు. రైతు కుటుంబాలలో ఇంటి పెద్ద అయిన రైతు అనుకోని కారణాల వల్ల మరణించినప్పుడు కుటుంబానికి ఆసరా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఐదు లక్షల ఉచిత భీమా ను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజు,ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉద్యోగికి సన్మానించిన గ్రామస్తులు

**గుడిహత్నూర్ జనవరి 19 మేజర్ సూర్య న్యూస్:**

తోషం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తం ఇటీవలే వెలువడిన గ్రూప్ 3 పరీక్ష ఫలితాలలో సీనియర్ ఆడిటర్ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా గ్రామస్తులు సీనియర్



పాత్రికేయులు విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో పురుషోత్తంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు విజయ్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ ఆడిటర్ గా ఉద్యోగం సాధించిన పురుషోత్తం తన జీవిత కాలంలో మరిన్ని ఉన్నతమైన పదవులు సాధించాలన్నారు. గ్రామ యువకులు పురుషోత్తంను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకొని పోటీ పరీక్షాలలో ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భీం రావ్,ఆలీం, శశికాంత్ ,సతీష్, అరిఫ్,షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దారి గ్రామంలో ఎం ఎన్ ఆర్ ఈజిఎస్ పనులను ప్రారంభించిన సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్.

**నేరడిగొండ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని వాగ్దారి గ్రామంలో బీవీ జి రామ్ జి హామీ పథకం పనులను సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ విజయకుమార్ మాట్లాడుతూ బి వి జి రామ్ జి అంటే వికసిత్ భారత్



పథకమని ఆయన తెలిపారు. గ్రామంలో కూలీలకు వంద రోజుల పని కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పురుషులు పాల్గొని పనులను ప్రారంభించారు.

## తహసీల్దార్ చేతుల మీదుగా సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**దస్తూరాబాద్, జనవరి 19 ,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదవరావు చేతుల మీదుగా సోమవారం నేటి దిన సూర్య పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న పత్రిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ




ఇన్స్పెక్టర్లు రచన,అర్చన,జూనియర్ అసిస్టెంట్లు మధు, మొయిజ్, రేవోజిపేట్ సర్పంచ్ కోలా మహేష్, రిపోర్టర్లు హరీష్, వెంకటేష్, అరుణ్, రాకేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## షి టీమ్ డెకాయ్ ఆపరేషన్

**మంచిర్యాల టౌన్, జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధి లోని రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను సోమవారం మంచిర్యాల షి టీమ్ సిబ్బంది పట్టుకున్నారు.ఈ డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి,హెచ్చరించారు. ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700,ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని షి టీం ఎస్ ఐ హైమ తెలిపారు.ఈ డెకాయ్ ఆపరేషన్లో ఎస్ ఐ,షీ టీం సిబ్బంది శ్రవణ్, జ్యోతి, దివ్యలు పాల్గొన్నారు.



# ఎల్లుండే సాయిబాబా ఆలయ జాతర

### - తరలిరానున్న వేలాది భక్తులు - తగిన ఏర్పాటులు చేసిన ఆలయ కమిటి సభ్యులు - దర్శనం అనంతరం మహా అన్న ధాన కార్యక్రమం





**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివసాయి సమాజ్ క్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారంగా మారుతూ, అభినవ శిరిడిగా భక్తులచే కీర్తింపబడుతుంది. సాయి బాబ ఆలయ ఉత్సవాలు ఈనెల 14 నుండి ప్రారంభమై 21 తో ముగుస్తున్నాయి. బుధవారం రోజున జరిగే మహా జాతరకు ఆలయ కమిటీ వారు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర కార్యక్రమానికి, ఖానాపూర్ షిరిడి సాయిబాబా దర్శనం కోసం ఖానాపూర్ పట్టణ ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుండి ప్రజల వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. నిర్మల్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్ ,జగిత్యాల, నిజామాబాద్ ,మంచిర్యాల, మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దర్శనం చేసుకుని కానుకలు సమర్పించుకుంటారు .జాతర రోజు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన భక్తులను ఎంతగానో అలరిస్తాయి. జాతర కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ వారి సహకారంతో అన్ని రకాల చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ తెలిపారు. ఈ సంవత్సరం ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆంజనేయ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా ఆలయ దర్శనానికి వచ్చి వెళ్లే భక్తులకు లక్కీ లాటరీ ద్వారా వివిధ రకాల బహుమతులను అందుకునేలా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను చేశారు. సాయిబాబా ఆలయ జాతర మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశాం : కొక్కుల ప్రదీప్, సాయిబాబా ఆలయ కమిటి అధ్యక్షుడు ఖానాపూర్.



ఈ సంవత్సరం సాయి బాబ ఆలయ ఉత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాము. సాయి బాబా జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేశాము. జాతరకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందేలా తగిన ఏర్పాటులు పూర్తి చేశాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలీసు,వైద్య అధికారుల సహాయంతో తగిన ఏర్పాటు చేశాం. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం.

## మున్సిపల్ ఎన్నికలలో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

### - అడ్వకేట్ జగన్ మోహన్ బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు

**ఖానాపూర్ టౌన్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**


ప్రజల అభివృద్ధి కోసం,సంక్షేమం కోసం నిరంతరం ప్రశ్నించే గొంతుకలను



అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నిర్మల్,భైంసా,ఖానాపూర్ లలో బీఎస్పీ ఎన్నికలలో పోటీ చేస్తుందని,బీఎస్పీ అభ్యర్థులను ఆదరించాలని నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని కూడబెట్టుకొని ఎన్నికల్లో అభ్యర్థుల ను గెలిపించుకోవడమే తమ ప్రధాన ఏజెండా అని ఆయన ప్రకటించారు.జిల్లా వ్యాప్తంగా ప్రజల మద్దతుతో విజయం సాధిస్తామని, ప్రజలకు బిఎస్పీ పై విశ్వాసం ఉన్నదని తెలియజేశారు.మునిసిపల్ ఎన్నికల్లో నీలి జెండా ఎగురవేయుటకు కృషి చేయాలని పార్టీ నాయకులకు, బహుజన వాదులను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ప్రజల శ్రేయస్సు కోరకు పోటీ చేస్తున్న బీఎస్పీ గెలుపు ప్రజల గెలుపు కానున్నదని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బిఎస్పీ క్రియాశీల పాత్ర పోషించబోతున్నదని, వజ్రాయుధం లాంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రశ్నించే గొంతుకలను గెలిపించుకోవాలని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం రావాలని ముఖ్య ఉద్దేశంతో బీఎస్పీ కొనసాగుతున్నదని, మేధావులు ఆలోచించి బిఎస్పీని ఆదరించాలని ఆయన కోరారు.

## అంబులెన్స్ లా ఆకస్మిక తనిఖీ

**ఖానాపూర్ టౌన్ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్:** ఖానాపూర్ కడెం మండలాలకు సంబంధించిన అంబులెన్సును ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. అన్ని రికార్డ్స్ ను, పరికరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఎన్. టి. లు కృష్ణ, మురళీలు, పైలెట్లు వెంకటేశ్వర్, వసంత్, డ్రైవర్ గణేష్, కెప్టెన్ సంతోష్, అరుణ్ లు ఉన్నారు.




## శాశ్వత ఇండ్ల పట్టాలి ఇవ్వాలి

### బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

### - మంచిర్యాల్ కార్పొరేషన్ శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్

### - నస్పూర్ జోన్ అధ్యక్షులు కుర్ర చక్రవర్తి ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్ వద్ద రాస్తారోకో

**శ్రీరాంపూర్ జనవరి సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీరాంపూర్ జోన్, నస్పూర్ జోన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, జోనల్ అధ్యక్షులు సత్రం రమేష్, కుర్ర చక్రవర్తి, రాస్తారోక అనంతరం పరువురు



నాయకులు మాట్లాడుతూ సీసీసీ బస్టాండ్ వద్ద మహిళలకు టాయిలెట్లు, సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్న వారికి శాశ్వత ఇళ్ల పట్టాలు, స్థానిక ఎమ్మెల్యే ఎలక్షన్ ప్రచారంలో వాగ్దానం ప్రకారం సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు రెండు గుంటల భూమితో పాటు శాశ్వత ఇల్లు నిర్మించాలి, శాశ్వత డంప్ యార్డ్, ప్రధాన రహదారిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలి, కాలనీల్లో డ్రైనేజీ, రోడ్ల, కుక్కల బెడద, వేసవికాలం వస్తే నీటి ఎద్దడిని పరిష్కరించాలి. రానున్న మంచిర్యాల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వేరబెల్లి సారథ్యంలో మంచిర్యాల్ కార్పొరేషన్ బిజెపి కైవసం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి మొగిలి , జి వి ఆనంద్ కృష్ణ, సుమన్ యాదవ్, బూర్ల చిరంజీవి, కొయ్యడ పద్మ, కట్కూరి తిరుపతి, రవణ వేణి శ్రీనివాస్, మిడిదొడ్డి సతీష్, తరాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి...మంత్రికి వినతి పత్రం

**పెంచికల్‌పేట్ ,సూర్య మేజర్ న్యూస్ :**



పెంచికల్‌పేట్ మండలంలోని మౌలిక సమస్యల పరిష్కారానికి సర్పంచ్ షేక్ ఉస్మాన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతి పత్రం అందజేశారు. సోమవారం కాగజ్‌నగర్‌లో జరిగిన 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావును ఈ సందర్భంగా షేక్ ఉస్మాన్ కలిశారు. పదేళ్లుగా మండల కేంద్రంగా ఉన్నా సరైన అభివృద్ధి జరగకపోవడం, మండల కార్యాలయాలకు స్వంత భవనాలు లేకపోవడం వల్ల అభివృద్ధి ఆలస్యమవుతోందని వివరించారు. గ్రామంలో 300 ఏళ్ల చరిత్ర కలిగిన భద్రకాలి మాత ఆలయాన్ని శివరాత్రి పండుగ సమయంలో సుమారు 10 వేల మంది భక్తులు దర్శించుకుంటారని, అయినప్పటికీ రోడ్లు, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు లేవని తెలిపారు. మండలంలో జూనియర్ కాలేజీ లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపాల్సి వస్తోందని, బీసీ హాస్టల్ ఏర్పాటు చేస్తే బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇరవై వేల జనాభా ఉన్న మండలంలో శాశ్వత వైద్యులు లేకపోవడం తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోందని, ఆసుపత్రిని 10 పడకల ఆసుపత్రిగా అప్?గ్రేడ్ చేసి నిత్యం డాక్టర్ అందుబాటులో ఉంచాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. పెంచికల్‌పేట్--అగర్గుడా--మురళీగూడా మధ్య బస్సు సౌకర్యం ప్రారంభించాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మండలానికి అదనపు ఇళ్లు మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఇవి మండలానికి సంబంధించిన మౌలిక సమస్యలని పేర్కొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ప్రభుత్వంతో చర్చించి పెంచికల్‌పేట్ మండల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ షేక్ ఉస్మాన్‌ను మంత్రి శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసే అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ దండె విఠల్‌కు షేక్ ఉస్మాన్ ధన్యవాదాలు తెలిపారు.

## ట్రయాథ్లాన్ లో గోల్డ్ మెడల్ సాధించిన కార్మల్ విద్యార్థిని.

**మంచిర్యాల టౌన్, జనవరి 18,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ట్రయాథ్లాన్



లో మంచిర్యాల కార్మల్ పాఠశాల కు చెందిన విద్యార్థిని ఎం. శ్రీనిధి బంగారు పథకం సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనిధి ని పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సారూప్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, సిస్టర్ సోఫియా, పాఠశాల పి ఇ టీ ఫ్రాన్సిస్,సిబ్బంది అనిల్, చిరంజీవి, శ్రీలత అభినందించారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన బీజేపీ నాయకులు

**పెంచికల్‌పేట్,జనవరి19,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తున్నట్లు బిజెపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే పాల్వయారీష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం పెంచికల్ పేట్ మండలం ఎల్లూర్ (కోయచిచ్చాల )గ్రామానికి చెందిన గేడం వరలక్ష్మి కి మంజూరైనా ఇందిరమ్మ



ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు నాయకులు తెలిపారు. అధికారులు చూపిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్లూర్ సర్పంచ్ చప్పిడి రవీందర్, అరె సంక్షేమం జిల్లా తాలూకా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, వార్డ్ సభ్యులు ఒంద్రే సంతోష్ నాయకులు పాగిడి అనంత్ రావ్,కుకిడే వెంకన్న, సిర్పూరం భీమయ్య, దుర్గం శోభన్, బురం శ్రీకాంత్, రాచకొండ లచ్చన్న మరియు పొట్టే నారాయణ పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నాం - అయినా అభివృద్ధి చేస్తున్నాము - మంత్రి జూపల్లి.

**కాగజ్నగర్,జనవరి 19, సూర్య మేజర్ న్యూస్ :**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించి దాదాపు 257.27 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొని అనంతరం పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల 30 పడకల ఏరియా ఆసుపత్రిని 100 పడక గదుల ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పనులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో 8 లక్షల కోట్ల అప్పులు చేసి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏడాదికి 1,50,000 కోట్ల రూపాయల వడ్డీ కట్టే స్థితికి తీసుకొచ్చిందని ఇలాంటి పరిస్థితులలో మా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వం అటు వడ్డీలు కట్టుకుంటూ ఇటు ప్రజలకు అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రజా మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, జిల్లాలోని రాజకీయ నాయకులు, ప్రజలు మరియు ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకి పుస్తకాలు దుస్తువులు క్రీడసామాగ్రి పంఎణీ

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం జిల్లా తిర్యాని మండలం ముల్కలమంద సర్పంచ్ కుడ్మెత హన్మంతరావు ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు బుక్స్ మరియు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ములకల మంద గ్రామపంచాయతీలోని మూడు పాఠశాల విద్యార్థి విద్యార్థులకు విద్యా ప్రకాశమే లక్ష్యంగా నిరుపేద విద్యార్థులకు నూతన వస్త్రాలు, పాఠ్య పుస్తకాలు మరియు క్రీడా పరికరాలను పంపిణీ చేయడం జరిగింది. పిల్లల ముఖాల్లోని చిరునవ్వు మాకు ఎంతో తృప్తిని ఇచ్చింది. వారి ఉజ్వల భవిష్యత్తు కోసం మా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. చదువుతో పాటు ఆటపాటలు కూడా పిల్లల మానసిక వికాసానికి ఎంతో అవసరం. అందుకే ఈసారి ప్రత్యేకంగా క్రీడా పరికరాలను కూడా అందజేయడం జరిగింది. పుస్తకాల ఎంపిక: పిల్లలకు కేవలం నోట్ బుక్స్ మాత్రమే కాకుండా, కథల పుస్తకాలు లేదా తాబేలు వంటి జంతువుల కథలు ఉండే బొమ్మల పుస్తకాలు ఇస్తే వారు ఆసక్తిగా చదువుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్క మల్లేష్, గ్రామ ప్రజలు ఉయక గోవింద్, అంగన్వాడీ టీచర్ గీతాంజలి, గ్రామ ప్రజలు రగువంశి, ఆడ దిందర్ష, కుడ్మెత వినోద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## అగర్‌గూడలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**పెంచికల్‌పేట్,జనవరి19,సూర్య మేజర్ న్యూస్ :**



పెంచికల్‌పేట్ మండలం అగర్‌గూడ గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులను సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవరావు నేతృత్వంలో ప్రారంభించారు. గ్రామవాసుల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, వ్యవసాయ సంబంధిత పనులు చేపట్టారు. ఈ పనుల ద్వారా గ్రామస్తులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**మందమర్రి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియా మొదటి జోన్‌కు చెందిన సబ్బని విజయలక్ష్మి (53) అనారోగ్యంతో మనస్థాపానికి గురై సోమవారం ఉదయం తన నివాసంలోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మృతి చెందిన విజయలక్ష్మి గత పది ఏళ్లుగా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఏడు నెలల క్రితం విజయలక్ష్మికి హైదరాబాద్?లో పక్షవాతానికి సంబంధించిన బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ అనంతరం తలెత్తిన ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె మానసిక ఒత్తిడికి గురయ్యారు. అనారోగ్య రీత్యా ఆమె తన ఉపాధ్యాయ వృత్తికి సైతం స్వస్తి పలికారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె, సోమవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో బాత్‌రూమ్‌లోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె భర్త సబ్బని శేఖర్ మాజీ సింగరేణి ఉద్యోగి. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త సబ్బని శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఎస్సై రాజశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై తెలిపారు.

## ప్రాథమిక పాఠశాల పెర్కపల్లిలో సంతూర్ ముగ్గుల పోటీలు

**దస్తురాబాద్, జనవరి 19 ,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని పెర్కపల్లిలో గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున సంతూర్ వారి సౌజన్యం తో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రథమ బహుమతిగా స్నేహ, ద్వితీయ బహుమతిగా హర్షిత ,తృతీయగా బహుమతి అభినయ, కన్సొలేషన్ బహుమతులుగా భావన, దర్శిని, అలేఖ్య, జ్యోతి, నర్సవ్వ గెలిపొందారు. మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సాఫ్ట్ టచ్ ఫ్రాబ్రిక్ కండిషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడకుంటి నరేశ్, మండల విద్యాధికారి గంగాధర్, స్థానిక ఎస్ ఐ సాయి కుమార్,విప్రో సంతూర్ డిస్ట్రిబ్యూటర్ రాగి శ్రీధర్,జె ఎస్ ఓ అమిత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంగూరి వెంకట్రాజం, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు

**- మహాసభల్లో నూతన కార్యవర్గం ఎన్నిక - రాష్ట్ర కమిటీలో మందమర్రి నుండి పలువురికి చోటు - మహాసభలను విజయవంతం చేసిన కార్మికులకు కృతజ్ఞతలు**



**మందమర్రి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలో రెండు రోజులుగా అట్టహాసంగా నిర్వహించిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు సోమవారం ముగిసాయి. మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా మంద నరసింహ రావు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రాజారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా భూపాల్, కోశాధికారిగా సాయిరెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా అల్లి రాజేందర్, ఆఫీస్ బేరర్లుగా సాంబారు వెంకట స్వామి, లింగాల సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా బద్రి ఆదర్శ్, పసునూటి శ్రీకాంత్, నాగవెల్లి శ్రీధర్, ధన్శెట్టి సురేష్ లతో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి రాష్ట్ర కమిటీలో ఎన్నికయ్యారు. యూనియన్ లో యువ కార్మికుల చేరికలతో యూనియన్ మరింత పటిష్టం అవుతుండడంతో యువ కార్మికులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దేలా వారికి పెద్ద పీట వేసి రాష్ట్ర కమిటీలో అధిక ప్రాధాన్యం కల్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు మందమర్రిలో విజయవంతం చేయడానికి కృషిచేసిన కార్మికులకు, వివిధ ఏరియాలనుండి మహాసభకు హాజరైన యూనియన్ ప్రతినిధులకు మందమర్రి బ్రాంచ్ తరపున శుభాకాంక్షలు తెలియజేసారు.

## టీఎన్జీవో డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మంచిర్యాల టౌన్, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా టీఎన్జీవో డైరీ,క్యాలెండర్లను సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ టీఎన్జీవో మంచిర్యాల జిల్లా క్యాలెండర్, డైరీ



చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని అన్నారు.ఇందులో పొందుపరిచిన ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య,కేజియా రాణి, పద్మ లత,నరేందర్, శ్రీధర్ రాజు,సంయుక్త కార్యదర్శిలు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్ ప్రశాంత్,లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం,జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాల ప్రవేశ కరపత్రాల ఆవిష్కరణ

**సారంగాపూర్,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

మైనార్టీ గురుకుల పాఠశాల ప్రవేశ కరపత్రికలను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం రోజు ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 వ తరగతి మరియు పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని,ప్రభుత్వం మైనార్టీ పాఠశాలలలో అత్యుత్తమైన,నాణ్యమైన విద్యను అందిస్తుందని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న,మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్,నిర్మల్,అదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి మహమ్మద్ కెప్టెన్ సలీముద్దీన్,ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫెరోజ్,విజిలెన్స్ అధికారి అబ్దుల్ నాజిర్,ఖానాపూర్ ప్రిన్సిపాల్ అబ్దుల్ అహ్మద్,ఉపాధ్యాయులు ముత్యం తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం

**లక్షెట్టిపేట, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని బ్లాక్ స్పాట్ అయిన ఇటిక్యాల చౌరస్తాలో లక్షెట్టిపేట పోలీసులు డిజి ఉత్తర్వుల మేరకు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్సై గోపతి సురేష్ సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు




రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రవాణా నిబంధనలు పాటించాలని వాహన పత్రాలు వాహనాల వెంట ఉంచుకోవాలని కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ సూచించారు. అనంతరం సేఫ్టీ ధరించకపోతే కలిగే నష్టాలను తగు ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మందు బాబులకు అడ్డాగా మారిన శాంతి స్టేడియం

**శ్రీరాంపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్కే సిక్స్ శ్రీరాంపూర్ పరిధిలోని శాంతి స్టేడియంలో సాయంత్రం ఏడు దాటితే స్నేహితులంతా కలిసి తాగడానికి అడ్డగా మారిన శాంతి స్టేడియం సింగరేణి అధికారులు చుట్టూ పెన్షన్ వేసినప్పటికీ గేటుకు తాళం వేసి ఉండగానే స్టేడియంలోకి దూరి అందులో విపరీతంగా మందు (మద్యం) సేవించి తరువాత మందు బాటిల్లను స్టేడియం మధ్యలో పగలగొట్టి బీభత్సం సృష్టిస్తున్నరు. సింగరేణి అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్న వీరి యొక్క ఆగడాలు ఆగడం లేదని పలువురు చెబుతున్నారు. ప్రతిరోజు ఆరోగ్యం కోసం వాకింగ్ కై శాంతి స్టేడియం వస్తున్నాము మందుబాబుల ఆగడాలను చూసి అశాంతికి లోనై మనశ్శాంతికి దూరం అవుతున్నాము సింగరేణి అధికారులు సెక్యూరిటీ గార్డ్స్ తో రాత్రి సమయంలో తనిఖీలు చేపిస్తూ... స్టేడియంను శుభ్రంగా ఉంచుటకు ప్రయత్నం చేయవలసిందిగా అలాగే సంబంధిత పోలీస్ శాఖ వారు కూడా రాత్రిపూట శాంతి స్టేడియం వైపు పెట్రోలింగ్ చేయవలసిందిగా పలువురు శాంతి స్టేడియం వాకర్స్ కోరుతున్నారు.



## పాఠశాలలో క్విజ్ ,స్పెల్ బి కార్యక్రమం

**పెంచికల్‌పేట,జనవరి19,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్విజ్ మరియు స్పెల్ బి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులను వివిధ గ్రూపులుగా తయారుచేసి క్విజ్ మరియు స్పెల్బీ



కార్యక్రమాన్ని నిర్వహించిగా, పోటీలలో రవీంద్రనాథ్ ఠాగూర్ హౌస్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తితో పాటు, పోటీ తత్వం పెరిగే అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రి ఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించండి

**పెంబి, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని మారుమూల గ్రామాలలోని ప్రజలు 3 ఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ



అధికారి, నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు వినతిపత్రం అందజేశారు. దశబ్దాల సమస్య ను పరిష్కరించాలని అన్నారు. ఇందులో కాంగ్రెస్ జూఖతీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవా బావాన్ని చాటుకున్న పెంబి ఎస్సై హనుమండ్లు

**పెంబి, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్:**




పెంబి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పెంబి ఎస్సై ఎం. హనుమండ్లు సోమవారం 10 వేల రూపాయలను విరాళంగా అందించి తన సేవా బావాన్ని చాటుకున్నారు. పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించి రోడ్డు బాధ్రత, నిబంధనల గురించి అవగాహనా కల్పించారు. ఇందులో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా గొంతెమ్మ బోనాలు

**పెంచికల్‌పేట,జనవరి19,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూరు గ్రామ పరిధిలోగల మేరేగూడ గ్రామ శివారులో గొంతెమ్మ బోనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఆలయ పూజారి మానేపల్లి రాజం ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క







**నిర్మల్ ప్రతినిధి జనవరి 19, సూర్య మేజర్ న్యూస్.**
మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా తోడ్పాటు అందిస్తున్నదని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక--ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని అర్హులైన వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**లక్షెట్టిపేట, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని పాత కొమ్ముగూడెం గ్రామంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మెడపట్ల శ్రీవరన్ , ఉపాధ్యక్షుడు మంద శేఖర్, మంద సాయితేజ , ప్రధాన కార్యదర్శి చొప్పదండి ప్రశాంత్ , సంయుక్త కార్యదర్శి అకనపెల్లి ప్రణయ్, ఎండి రాయన్ అలీ , కార్యదర్శి రేగుంట అనిల్ , కోశాధికారి రేగుంట నిఖిల్, ప్రచార కార్యదర్శి రేగుంట సందీప్, చిట్యాల ప్రవీణ్ , అధికార ప్రతినిధి కోండ్రా నరహరి , క్రీడా కార్యదర్శి రేగుంట సుధాకర్, న్యాయ సలహాదారులు కొల్లూరి శ్రీరామ్ , సలహా దారులు బెక్కం సృజన్ , చొప్పదండి రవికుమార్ , రేగుంట హరీష్, రేగుంట మొగిలయ్య , బెక్కం జగన్, మేకల దిలీప్ , అకనిపెల్లి శిల్పతి లను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థికి సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం

**భైంసా టౌన్,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన నర్సారెడ్డి భైంసా పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో హెచ్.ఇ.సి కోర్సు పూర్తిచేసుకొని సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్



గా నియమితులైనందుకు భైంసా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు రజనీకాంత్,హరి ప్రసాద్,సంతోష్, గంగయ్య,రామచంద్రం,సచిన్ అభినందించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా మంగ ప్రమాణ స్వీకారం

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్.**
ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్‌గా ఇరుకుల్ల మంగ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రోజ్ గార్డెన్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో జిల్లా మార్కెటింగ్ అదికారి అశ్వక్



అహ్మద్ ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటి చైర్పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ రవీందర్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మార్కెట్ కమిటి చైర్పర్సన్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, నాపై ఉన్న నమ్మకంతో ఈ బాధ్యతలు అందజేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, డిసిసి జిల్లా అధ్యక్షురాలు సుగుణక్క, కాంగ్రెస్ పారీ నియోజకవర్గం ఇంచార్జి శ్యామ్ నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఆత్రం సక్కు, రేఖ శ్యామ్ నాయక్, పురాణం సతీష్ మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంబారలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

**వాంకిడి జనవరి 19,సూర్య మేజర్ న్యూస్** మండలంలోని బంబార గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులను సోమవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బెండరే క్రిష్ణజీ, ఉపసర్పంచ్ జాడి సంతోష్‌లు కలిసి ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెండరే క్రిష్ణజీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని అన్నారు. గ్రామంలోని పేద, కూలీ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా మౌలిక వసతులు మెరుగుపరచాలనే లక్ష్యంతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి పని కల్పించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఉపసర్పంచ్ జాడి సంతోష్ మాట్లాడుతూ గ్రామంలోని కూలీలందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పనులు పూర్తిగా పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహిస్తామని, ప్రతి పనిదినానికి తగిన వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎఫ్ఏ రామక్రిష్ణ చారి మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను కార్మికులకు వివరించారు. పనుల నమోదు, హాజరు విధానం, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. మేటీలు రాజశేఖర్, సునీల్?లు మాట్లాడుతూ కూలీలతో సమన్వయంతో పనిచేసి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్యకర్తలు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పనులు గ్రామాభివృద్ధికి తోడ్పడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరిస్తూ ఉండాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి జనవరి 19, సూర్య మేజర్ న్యూస్.**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు







సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సన్నద్ధతను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇటీవలి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు, ముఖ్యమంత్రి కార్యాలయం, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిందని వివరించారు. సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కలెక్టర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి


**కౌటాల జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని ముత్యంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన ప్రోగ్రామ్?ను ఎంపీడీవో కోట ప్రసాద్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. అంతేకాకుండా, బోరు బావి నుండి వచ్చే వృధా



నీరు రోడ్డు పై రావడం గమనించారు. దీని పై బోరుబావి పరిసరాల్లో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో సిఎం కప్ రెండవ విడత గ్రామీణ క్రీడల్లో భాగంగా వాలీబాల్ పోటీలకు శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గావుడె హన్మంతు, కార్యదర్శి రమేష్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**
క్యాతనపల్లి మున్సిపాలిటి పరిధిలో రామకృష్ణాపూర్‌లో సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక మహిళ సంఘాల మహిళలకు 1.71కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేస్తు తద్వారా.. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేలా మహిళ స్వయం సహాయ సంఘాల మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్ లను అందిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత క్యాతనపల్లి మున్సిపల్ లో 35 కోట్లతో సీసీరోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి అని గత బిఆరచవతీతీచస్ 10 ఏండ్ల పాలనలో గ్రామాలు పట్టణాల్లో ఏమి అభివృద్ధి చేయలేదు కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు లు చేపట్టారు అని క్యాతనపల్లి లో 16 వందల కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం అని అన్నారు,క్యాతనపల్లి మున్సిపాలిటీ లో అర్హులైన పేదలకు 150 ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సూర్య



## హక్కుల సాధన కు ఉద్యమాలకు సిద్ధంకండి


### - ఎస్టీయుటి.ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదరి జుట్టు గజెందర్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం,గతంలో సాధించుకున్న హక్కుల పరిరక్షణకు,ఉద్యోగం ఉపాధ్యాయుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస.టి.యు.టీ.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ జుట్టు గజేంధర్ పిలుపునిచ్చారు.ఎస్.టీ.యు.టీ.ఎస్.ఆదిలాబాద్ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యాహక్కుచట్టం అమలు తేదికి ముందు నియామకమైన టీచర్లు 2సంలలో టెట్ పాస్ కావాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో టెట్ పై చట్ట సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు 51% ఫిట్ మెంట్ అమలు చేయాలని, ఉద్యోగులందకికి ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, సీపీస్ ఉద్యోగులకు డి ఏ ఏరియర్స్ 30 వాయిదాలలో కాకుండా ఏకమొత్తంతొ జమచేయాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా సర్వీస్ రూల్స్ సాధించి అన్ని రకాల పదోన్నతులను కల్పించాలని, పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ కోసం నెలకు 1500 కోట్లు కేటాయించాలని జట్టు గజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్, జాదవ్ రవికుమార్ గార్లు మాట్లాడూతూ రాష్ట్ర పభుత్వం తమ మానిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీస్ ను రద్దు చేసి ఒపీస్ ను పునరుద్దరించాలని , గిరిజన సంక్షేమ శాఖ లో దశాబ్దానికి పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి కొరకు ప్రత్యేక డి.ఎస్.సి.నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. ఈ సమావేశానికి జిల్లా అద్యక్షులు మూగ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా , ప్రధాన కార్యదర్శి జాదవ్ రవికుమార్ కార్యదర్శి నివేదికను సమర్పించినారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జాదవ్ అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బెజ్జంకి రవీంద), పుప్పాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి శీతల్ చౌహన్, పూర్వజిల్లా అధ్యక్షుడు చిల్కవిలాస్ . జిల్లా నాయకులు నూటెంకి సత్యనారాయణ, బి. మనోహర్, ఆర్. దేవిదాస్ ,ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆదిలాబాద్(అర్బన్) యం.ఇ.ఓ జి. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో ఎంఎన్ఆర్ఈజీఎస్ పనులకు సర్పంచ్ బొడ్డు దత్తాత్రీ శ్రీకారం

**సిరికొండ, జనవరి,19, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులకు సర్పంచ్ బొడ్డు దత్తాత్రీ సోమవారం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదల అత్తగౌరవం, వారి కుటుంబ పోషణ, పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధి హామీ




పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయమే ఎంఎన్ఆర్ఈజీఎస్ అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షాన నిజాయితీగా ఆలోచించే పార్టీ కాంగ్రెస్మాత్రమేమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల రాజు, పాలకవర్గ సభ్యులు షేక్ ఇమామ్, కాన్బే రామారావు, గోర్బండ్ సందీప్, సెక్రటరీ సూర్యప్రకాశ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, ముదిరాజ్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కంచం లక్ష్మణ్, కత్తర్ల తిరుపతి, ముత్యపు రాజేశ్వర్, కత్తర్ల మల్లేష్, సూర నారాయణ, అక్తర్ పాషా, కత్తెర్ల రాజేశ్వర్, లక్ష్మన్న, మారుతి, వేల్పుల మల్లేష్, నివార్తి సహా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సాంప్రదాయాలకు పట్టం

**సిరికొండ, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీ సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా కోటపరందొళి జంగుబాయి దేవాలయం సోమవారం సందడి చేసింది. పుష్య మాసం సందర్భంగా జరిగిన దీపారాధన, ప్రత్యేక పూజల్లో రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుర్రం నీలాదేవి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించిన ఆమె, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రాంతీయ ఆదివాసీలకు ఆధ్యాత్మిక శోభను అందించిన ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాయిగూడ సర్పంచ్ పేందుర్ లక్ష్మణ్?రావు, మాడవి సోనెరావు, కుర్రం తులసిరామ్, సీతారాం రాందాస్, భూమేష్, దనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# మారుమూల గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు





**ఆసిఫాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని మారుమూల గ్రామాలలో సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంకుశాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత,ఎస్.పి.నితికా పంత్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు అందించే క్రమంలో నర్సింగ్ కళాశాల మంజూరు చేసి తగుచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో రోజ్ గార్డెన్ లో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశానికి హాజరయ్యారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతు సంక్షేమంలో భాగంగా మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ,చే ప్రమాణ స్వీకారం చేయించారు సంచాలకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు,శ్యాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని బిజెపి ధర్నా

**బెల్లంపల్లి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో 34 వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అమరాజుల రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో 34 వార్డులలో అనేక సమస్యలు ఉన్నాయి వాటిలో ప్రధానమైన సమస్య మంచినీటి సమస్య 34 వార్డులకి గోదావరి నీరు రాక కొన్ని సంవత్సరాలు గడిచినా కూడా ఇప్పటివరకు గోదావరి నీరు జాడే లేదు, ఇచ్చే అడా ప్రాజెక్టు వాటర్ కూడా 15, 20 రోజులకు ఒకసారి వస్తున్నాయి. వెంటనే వాటర్ సమస్యను పరిష్కరించాలి అంతేకాకుండా చెత్త బండ్లు రాక అనేక వార్డులలో చెత్తలు పేరుకుపోతున్నాయి. 18వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కోసం తవ్వి రెండు సంవత్సరాలు పూర్తయిన కూడా ఇప్పటివరకు పట్టించుకోలేదు. ఇలా రోడ్లు సరిగా లేకపోవడం వలన అత్యవసర సమయంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. అలాగే వీధుల్లో కుక్కల బెడద, పందులు, కోతుల బెడద పెరిగిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు కావున ఈ మున్సిపాలిటీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు దూది ప్రకాష్ జిల్లాఎస్సీ మోర్చా కార్యదర్శి, కల్లపల్లి నవీన్ పట్టణ ఉపాధ్యక్షులు, బాసబోయిన యుగేందర్, అలకాటి మహేష్, ఎర్రోజ శ్రీనివాస్, షేక్ గౌస్ బాబా, గర్రెపల్లి రాకేష్, బాబు, రామన్న, సత్తన్న, విజయ లక్ష్మి, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీల్లో డిగ్రీ విద్యార్థినికి ప్రతిభ కాంస్య పతకం

**బెల్లంపల్లి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ బీ జెడ్ సి మొదటి సంవత్సరం విద్యార్థిని సనా అంజుమ్ జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీల్లో కాంస్య పతకం సాధించడం పట్ల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రఫీక్ మహమ్మద్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదు లోని గచ్చిబౌలిలో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు ఈ పోటీలు జరుగగా విద్యార్థిని సానా అంజుమ్ పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో తెలంగాణ తరఫున పాల్గొని మూడవ స్థానం పొందిందని పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థిని సనా అంజుమ్ కు శాలువా కప్పి సత్కరించారు. సానా అంజుమ్ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రఫీక్ మహమ్మద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అష్ట గ్రామంలో ఉపాధి హామీ, నర్సరీ పనుల ప్రారంభం

**ముధోల్, సూర్య మేజర్ న్యూస్ :** ముధోల్ మండలం అష్ట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు నర్సరీ పనులను సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామీణ



ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అర్హులైన వారికి పని కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, పంచాయతీ సెక్రటరీ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామ పెద్దలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతి వేడుకలు

**నస్పూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**నస్పూర్ మండలంలో శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ దుర్గ మాత దేవాలయంలో ఈ నెల 21న మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సంఘం ఒక ప్రకటనలో తెలిపినారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుంది. పద్మశాలి కులబాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ, పద్మశాలి సంఘం తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి.ఏఎస్ఐ బలిరాం

**సిరికొండ, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని ఏఎస్?ఐ బలిరాం తెలిపారు. రోడ్డు భద్రతా మహోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎస్ ఐ పూజ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం నుంచి జడ్పీ హెచ్?ఎస్? వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్?బెల్ట్ వాడకపోవడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయంలో లైట్లు తప్పనిసరిగా వాడాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు పాదచారులు మరింత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు యువతకు వాహనాలు ఇవ్వకూడదు, ప్రతి వాహనానికి లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని ఎస్?ఐ బలిరాం తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రాణనష్టం లేకుండా సురక్షితంగా ప్రయాణించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భారత్ పోలీసు సిబ్బంది, విద్యార్థులు, వాహనదారులు పాల్గొన్నారు.